
# పాపం పసివాడు!

★

* రచన : శ్రీ కె. ఓం శివ *




(రచయిత)

'ఏయ్, బాపూ! ఈ బండి కొత్తూరు వెల్తాదా?' కేకవేసినట్లుగా అడిగాడొక కుర్రాడు.

బొకారో ఎక్స్‌ప్రెస్ నాలుగు గంటలకి. అప్పుడు పట్టాల వెంబడి పరుగెత్తుతున్నట్లుగా నడుస్తున్న నేను, ఆ పిలుపుకి ఆగి, వెనక్కి చూసాను.

నా వెనుక కొద్దిదూరంలో వున్నాడు వాడు. ఆ కుర్రాడు నా దగ్గరికి వచ్చే లోపలే వాడిని కాస్త పరిశీలించాను. చిరిగిన చొక్కా, చెరిగి పిచుకుల గూడులావున్న తల, చినగటానికి సిద్ధంగావున్నట్లున్న ఒక నిక్కరు, చీమిడి ముక్కు, దుమ్ముకొట్టిన శరీరం, పదేళ్ళుకూడా పూర్తిగా నిండినట్లు కనిపించని అమాయకపు ముఖం, చేతిలో మడత పెట్టి పట్టుకోనున్న గోనె సంచీతో అదోరకంగా వున్నాడు వాడు.

దుర్గ్ పాసింజరు అప్పుడే నెమ్మదిగా వెళ్లతోంది.

నేను బదులు చెప్పకముందే కదులుతున్న బండివైపు చేయి వూపుతూ పోతున్నాడు. నేను గబగబా రెండడుగులు వెనక్కివేసి, వాడిచేయి పట్టుకొని వారించి ఆపాను. వాడు చేయి విదిలించబోయాడు. కాని నేను గట్టిగా పట్టుకున్నాను. నేనువెళ్ళి ఆపకపోతే బండి చక్రాల క్రింద నలిగేవాడే! ఎంతలో ఎంత ప్రమాదం తప్పింది, 'అమ్మయ్య' అంటూ ఒక నిట్టూర్పు విడిచాను.

'ఏ కొత్తూరు?' కటువుగానే ప్రశ్నించాను. నేను చెయ్యి పట్టుకొని ఆపకపోతే చక్రాల క్రింద పచ్చడి అయ్యేవాడివి' అన్నాను మళ్ళీ నేనే.

వాడు బిక్కచచ్చి, నా కళ్ళలోకి దైన్యంగాచూచి బుర్ర దించుకున్నాడు.

'ఏ కొత్తూరు?' రెట్టించి అడిగాను.

'అటేపు వుంది కదా, అదే' అంటూ పశ్చిమ దిక్కుకు అదే మా వెనక్కు చూపిస్తున్నాడు. పాసింజర్ అటేవెళుతుంది. మేం సరిగ్గా అప్పుడు రైల్వేక్వార్టర్స్ దగ్గరలో వున్నాం. నాలో నేనే సన్నగా నవ్వుకున్నాను అతనిచ్చిన సమాధానం విని.

మళ్ళీ నేనే అన్నాను. 'అనకాపల్లి దగ్గరవుంది అదేనా? అక్కడ కాలేజీ కూడా ఉంది' మరింత వేగంగా వాడికర్థం కావాలని అడిగాను.

'ఆ అదే, ఈ బండి ఎల్తాది కదూ!' అంటూ మళ్ళీ బండివైపు కదిలబోయాడు. అప్పుడే బండి సిగ్నల్ ఇవ్వకుండానే ఆగింది. వాడి చేయి ఊపినందుకే ఆగిందని కాబోలు ఆ కుర్రాడి ఉద్దేశం.

"కాదు, అది విజయనగరం వైపు వెడుతుంది. నీవు కొత్తూరు వెళ్ళాలంటే నాతోరా," అంటూ నాతో పట్టాల వెంట నడిపించాను.

పాలిటెక్నిక్ చదువుతున్న నేను, రోజూ అనకాపల్లి నుండి వాల్తేర్ అప్ అండ్ డవున్ చేస్తున్నాను. మధ్యాహ్నం

లాస్ట్ అమ్మ లేకపోతే అలా పట్టాల వెంబడి రైల్వేస్టేషన్‌కి వెళ్ళడం నాకు అలవాటే!

'చూస్తే పక్కేళ్ళు కూడా లేనట్లున్నాయ్, నీవు ఒక్కడివే వైజాక్ వచ్చేసావా?' ఆశ్చర్యంగా అడిగాను.

'ప్రొద్దున మా వూరి మడిసితో వచ్చాను. మాయమ్మ గోంగూర అమ్మెకు రమ్మంది' అన్నాడు వాడు.

'మరి ఉదయం వచ్చిన ఆవిడతోనే కలిసి రాలేకపోయావా? ఒక్కడివే వస్తున్నావేం? అదీగాక ఒక బండను కాని మరొక్కటి ఎక్కితే ఎంత ప్రమాదం!' భయపిస్తున్నట్లుగా అన్నాను నేను.

"మరి, ఆ మడిసి...ఇదిగో అక్కడ ప్రొద్దున దింపేసి అదిగో అక్కడున్న బజురుకాడ గోంగూర అమ్మేసి మళ్ళీ ఈ పట్టాలెంటే వచ్చేయమంది. రేలుబళ్ళు ఆగినకాడ ఉంటా నన్నాది' అమాయకంగా జవాబు ఇస్తూ కంట తడిపెట్టాడు.

వాడిని వూరుకోమని చెప్పి, 'నేను తీసుకెళ్తానులే మీ రాను ఒకవేళ ఆ మనిషి కనబడకపోతే' అని వాడిని కళ్ళు అటే తుడుచుకోమన్నాను, వాడు అ చొక్కాతోనే కళ్లు తుడుచుకున్నాడు.

కంచరపాళెం గేటు దగ్గర ఇంచు మించు ప్రతిబండీ సిగ్నల్ ఇవ్వక ప్రతిరోజూ ఆగుతుంది. ఒకవేళ ఆగక పోయినా ఆపిస్తారు కొంతమంది. అదొక రివాజుగా మారించి. అక్కడ దింపేసి. స్టేషన్‌కి తీసుకువెడితే టికెట్టు అడుగుతారని కాబోలు, వెళ్ళిపోయింది. ఆ మాట విని నాకు ఆవిడమీద చాలా కోపం వచ్చింది ఆవిడ ఎవరో తెలియక పోయినా!

ఇంత చిన్న పసివాడిని, అన్నెం పున్నెం ఎరుగని కుర్రకుంకను వదలి నిర్దాక్షణ్యంగా వెళ్ళిపోతుందా? ఆవిడ కసలు బుద్ధి వుందా?' మనసులోనే తిట్టుకున్నాను నేను.

'ఉదయం టికెట్టు తీసుకొనే వచ్చావా?' అడిగాను.

"లేదు, మా వూరి మడిసికాడ పాసు వున్నాది కదా!" అమాయకంగా అన్నాడు.

రోజూ అనకాపల్లినుండి వైజాక్‌కి చాలామంది కాయగూరలు వగైరా తీసుకెళ్ళి వ్యాపారం చేస్తారు. వాళ్ళలో ఒకతె అయ్యుంటుందావిడానూ! పెద్ద పెద్ద పట్టణాల దగ్గర ఇది మామూలే కదా!

"గోంగూర ఎంతకమ్మావు?" అడిగాను వాడిని.

"రెండు రూపాయలకు" అంటూ జేబులో వున్నవి తీసి చూపించాడు.

ఆ డబ్బులు గోనె సంచి విప్పించి అందులో పెట్టించి, మళ్ళీ మడత పెట్టించాను. అది వాడు చేతితో గట్టిగా పట్టుకున్నాడు. వీడికి టికెట్టు లేదుకదా! ఏ టి. టి. అయినా వీడి దగ్గర డబ్బులు తీసుకోవచ్చు కదా! వాడు ఇంతదూరం వచ్చిన పని కాస్త గోవిందా అయినట్లే కదా అప్పుడు! అందుకనే అలా చేసాను.

వాడిని చూస్తే మా ఇంటి దగ్గరవున్న మా తమ్ముడు అప్రయత్నంగా గుర్తుకొచ్చాడు. ఇంత అమాయకమైన కుర్రాడిని యిలా ఒంటరిగా వదిలివేస్తే, తిరిగి గమ్యం చేరుకోగలడా? ఈ కుర్రాడిని ధైర్యంగా అలా వదిలేసి, మళ్ళీ పట్టాల వెంట రమ్మని చెప్పి, చక్కగా పూర్ణా మార్కెట్టుకు వెళ్ళిన ఆవిడ ధైర్యానికి ఆశ్చర్యం వేసింది.

## మానసిక వ్యాధులకు

మానసిక వ్యాధులకు (ఉన్మాదం, హిస్టీరియా) ఔషధ, యోగచికిత్సల ద్వారా సంపూర్ణ నివారణ చేయబడును

డా॥ ఫ్రాయిడ్, డా॥ ఆడ్లర్, డా॥ ఇుంగ్ విధానములలో మానసిక విశ్లేషణ జరుపబడును.

స్వయంగా సంప్రదించుటకు ఫీజు రు. **25/-** పోస్టు ద్వారా సంప్రదించుటకు ఫీజు రు. **30/-**

జవాబు కొరకు చిరునామాగల పోస్టుకవరు పంపండి.

వైద్యాచార్య డా॥ కట్టా కృష్ణారావు D.Sc.A.,

నాగార్జున్ లాబ్ & క్లినిక్, దుమ్మగూడెం-507 137, ఖమ్మం జిల్లా-ఆంధ్ర.

అవును, వీడు తన కొడుకు కాదు కదా! తప్పిపోయినా అవిడికే బాధ కనక. అయినా ఇలా పంపించటానికి ఏ కన్నతల్లి మనస్సు ఒప్పుతుంది? నా మస్తికంను తొలుస్తున్న ప్రశ్న? నా కంఠుపట్టని ప్రశ్న? అదే అడిగాను ఆ కుఱ్ఱాడిని.

'మీ అమ్మకు చెప్పే వచ్చావా?'

'లేదు! మా అమ్మకి జొరం. పడుకొని వుంది. రెండు రోజులనుండి బువ్వకూడా తిన్లేదు. చువ్వకికూడా నూకలే వంట. అందుకని నేనే మా పొలంలో గోంగూర ఏరి తెచ్చాను. మా అమ్మకు చెప్పకుండానే మా ఊరి మడిసితో వచ్చేశాను ఆ డబ్బులుతో నూకలు కొందామని.' పెద్ద ఘనకార్యం చేసినవాడిలా చెప్పాడు.

అవును మరి, ఆ వయస్సుకి ఆ ఆలోచన రావడమే గొప్ప విషయం.

వీడు నన్ను కలవకపోతే ఈపాటికి ఏమయ్యేవాడో!

"అనకాపల్లికి తీసుకెడితే, అక్కడనుండి మీ ఇంటి కెళ్ళ గలవా?" అడిగాను వాడిని.

"ఆఁ ఆఁ. అన్నాడు ఆలోచించుతున్నట్టుగా.

"పోనీ, నాలుగు రోడ్ల దగ్గరికి తీసుకెడితే!"

"ఆఁ ఆఁ. నాకు అడనుంచి బాగా తెలుసు మా ఇల్లు" అన్నాడు వాడు ఉత్సాహంగా.

మధ్యాహ్నం అన్నం ఏమైనా తిన్నావా?"

"లేదు! ఏమీ తిన్లేదు" అన్నాడు వాడు దీనంగా ముఖం పెట్టి.

మేం యిలా మాట్లాడుకుంటూండగానే, స్టేషన్ వచ్చేసింది. అక్కడ ప్లాట్‌ఫారం అంతా చూపించాను. వాళ్ళ వూరి ఆవిడ వుందేమోనని. ఆవిడ కనిపించలేదు. కాని మా ఫ్రెండ్ లక్ష్మణరావు కలిసాడు. విషయం వివరించి చెప్పాను.

'ఆహా, అలాగా! అయ్యో పాపం! పోనీలే నేను నాలుగు రోడ్లవైపే కదా గ్రౌండ్‌కి వెళ్ళతాను. నేను తీసుకెళ్ళి ఆ నాలుగు రోడ్ల దగ్గర వదిలేస్తానులే,' అన్నాడు భరోస యిస్తున్నట్టుగా.

ఆ కుఱ్ఱాడి నీరసం చూచి, నాకే బాధ అనిపించింది. ఓ పావలా ఇచ్చి అక్కడవున్న మజ్జిగ త్రాగి రమ్మన్నాను.


# Bharath Textiles

**Manufacturers of :**

**ART SILK CARPETS, COTTON CARPETS & FAST COLOUR BEDSHEETS,**

**P. B. No. 19, Behind Royal Theatre,**

**BHAVANI — 638 301.**

మా ఫ్యాక్టరీలో తయారైన జంకాళాలు మరియు బెడ్‌షీట్లు చాలా ప్రసిద్ధమైనది.

వాడిన ప్రతివారూ పదేపదే ఆర్డరిస్తున్నారు.

మా ప్రతినిధిగా వుండేవాళ్ళు మంచి లాభము పొందుతున్నారు.

ఏజెంట్లు లేని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

Regd. No. 6233

USE ALWAYS
JG
BANIANS
JEYA GANESH KNITTING CO
171, KUMARAN ROAD, TIRUPUR - 638 601.

Phone : 21852

* కలర్ బనియన్లు * డ్రాయర్ * జెట్టీలు.

వాడు తీసుకొని త్రాగివచ్చాడు. కొంచెం తెప్పరిల్లినట్లు కనిపించాడు. ఇంతలో సిగ్నల్ ఇచ్చారు.

వాడితోసహా నేను, నా ఫ్రెండ్ లక్ష్మణరావు బొకారో మద్రాస్ ఎక్స్‌ప్రెస్ ఎక్కాం అది కదిలింది.

అనకాపల్లి వచ్చేవరకూ బిక్కుబిక్కు మంటూనే గడిపాను. కారణం వాడికి టిక్కెట్టు తీయలేదు కదా! ఏ టి.టి. వచ్చినా అడుగుతానని భయపడ్డాను. కాని ఆ అరగంటలో ఎవరూ రాలేదులే!

అనకాపల్లి వచ్చేసింది. వాడిని దింపి, లక్ష్మణరావు తనతో తీసుకెళ్ళాడు. ఒక విధంగా ఆ రాత్రి నేను సరిగా నిద్రపోలేదు. ఆ రాత్రంతా అవే ఆలోచనలు. పాపం ఆ పసివాడికి అంత చిన్న వయస్సులోనే ఎన్ని సమస్యలు వచ్చాయో!

నాకు ఆ కుర్రాడిలో నచ్చిన గుణం ఒకటే, అంత చిన్న వయసులోనే మంచాన పడ్డ తన తల్లికి సాయపడా లన్న అతని ఆతృత.

ఈ మధ్య పేపరులో చదివాను. ఇలాంటి కుర్రాళ్ళను, స్టేషన్‌నుండి దొంగలించిన వాళ్ళను. ఏ కాలో, చెయ్యో తీసేసి ముష్టివాళ్ళగా తయారు చేస్తున్నారని, మరికొంత మంది కన్ను వంటి అవయవాలను విదేశాలు సహితం పంపిస్తున్నారని. వీడు అలాంటివారికి దొరికితే? మంచంమీద దొర్లుతూనే రాత్రి గడిపేను.

మరుసటి దినం ఉదయాన్నే అడిగాను లక్ష్మణరావును ఆతృతగా...

"వాడిని పంపించేసావా? వాడికి అక్కడనుంచి దారి తెలుసునన్నాడు కదూ!" అని.

"ఆఁ, వెళ్ళిపోయాడు. తెలుసు అన్నాడులే!" అంటూ బదులిచ్చాడు.

నేను తృప్తిగా నిటూర్పు వదిలాను.

